::: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" :::

శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన - 06.08.2021 ::: గానం : శ్రీ గిరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

01. పల్లవి : ఇందరికి అభయంమ్ము లిచ్చుఁ చేయి ।
కందువగు మంచి బంగారు చేయి ॥ ॥ ఇందరికి ॥

02. చరణం : వెలలేని వేదములు వెదకి తెచ్చిన చేయి ।
చెలుగు గుబ్బలికిందఁ జేర్చు చేయి ।
కలికియగు భూకాంతఁ కౌఁగిలించిన చేయి ।
వలనైన కొనగోళ్ళ వాఁడి చేయి ॥ ॥ ఇందరికి ॥

03. చరణం : తనివోక బలిచేత దానమడిగిన చేయి ।
వొనరంగ భూదాన మొసఁగు చేయి ।
మొనసి జలనిధి అమ్ము మొనకుఁ దెచ్చిన చేయి ।
యెనయనాఁగేలు ధరియించు చేయి ॥ ॥ ఇందరికి ॥

04. చరణం : పురసతుల మానములు పొల్లసేసిన చేయి ।
తురగంబుఁ బరపెడి దొడ్డ చేయి ।
తిరు వేంకటాచలా ధీశుఁడై మోక్షంబు ।
తెరువు ప్రాణులకెల్లఁ తెలిపెడి చేయి ॥ ॥ ఇందరికి ॥

- - -